సూర్యాపేట : కలెక్టర్ వెంకట్రావ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

చివ్వెంల : ఉండ్రుగొండ లక్ష్మీనృసింహ ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మోత్కూరు మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్

ఘనంగా నూతన వేడుకలు

- జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఊరూరా కేక్ కటింగులతో సంబురాలు
- చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, జనవరి 1 : సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయాలు, మసీదులు, చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో ఆలయాలు, మసీదులు, చర్చిలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు ఇండ్ల మందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్యాపేట సిటీ : జిల్లా పోలీసు కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలో మాట్లాడుతున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : అనంతారంలోని ప్రేమ మందిరంలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య

మేళ్లచెర్వు : రామాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు

మఠంపల్లి : ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందిస్తున్న శుభోదయ యూత్ అధ్యక్షుడు జయభారత్‌రెడ్డి

తిరుమలగిరి : తొండ గ్రామ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

నేరేడుచర్ల : కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొంటున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

పాలడుగు రామాలయంలో ఉత్తరద్వార దర్శనం

మోత్కూరు, జనవరి 1 : మండలంలోని పాలడుగు గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి ఉత్తర ద్వార దర్శనాన్ని సర్పంచ్ మరిపెల్లి యాదయ్య సోమవారం ప్రారంభించారు. ఆలయ పురోహితులు శివానందశర్మ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పకు లక్ష పుష్పార్చన

బొడ్రాయిబజార్, జనవరి 1 : జిల్లాకేంద్రంలోని శబరినగర్ శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ప్రాంగణంలో అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చన పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో మాలధారులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, అంతటి విజయ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వామి రాచకొండ దేవయ్య, సేవా సమితి నిర్వాహకులు వెంపటి పురుషోత్తం, రాచకొండ కృష్ణ, చీకూరి కృష్ణ, పిట్టల ఉపేందర్, శ్రీనాథ్, సముద్రాల రాంబాబు, పత్తిపాక వేణుధర్, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో సంత్ నిరంకార్ ధ్యాన కేంద్రంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ఇంటింటికీ అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ

బొడ్రాయిబజార్ : అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

తుంగతుర్తిలో అక్షింతలు అందిస్తున్న భక్తులు

బొడ్రాయిబజార్, జనవరి 1 : అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య రామ జన్మ మందిరంలో పూజలు చేసిన అక్షింతలను ఈ నెల 15వరకు ప్రతి ఇంటికీ పంపిణీ చేయనున్నట్లు పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌రావు, 42వ వార్డు బాధ్యులు చలమల్ల నర్సింహ్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని 42వ వార్డులో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేసి మాట్లాడారు. నూతన అయోధ్య రామ మందిరం ఫొటోలు, జనవరి 24 తర్వాత నూతన మందిరాన్ని దర్శించుకునేందుకు రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికలు అందించారు. పంపిణీ చేసిన అక్షింతలను ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోని పూజా మందిరంలో ఉంచి ఈ నెల 22న శ్రీరామ తారకమంత్రాన్ని 108సార్లు జపించి అట్టి అక్షింతలను కుటుంబ సభ్యులంతా శిరస్సుపైన వేసుకొని శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేరోజు సాయంత్రం తమ సింహద్వారం ముందు ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. కార్యక్రమంలో బొట్టు వీరయ్య, అనంతుల రవీందర్, కందగట్ల అనిల్, మొరిశెట్టి రామ్మూర్తి, చల్లమల్ల సుజాత, కర్నాటి కృష్ణవేణి, ధనలక్ష్మి, దామోర రమ, గుండ ప్రేమలత, మీల లలిత, అనంతుల హేమమాలిని, మోశెట్టి కవిత, వెంపటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

తుంగతుర్తి : అయోధ్య రామమందిరం నుంచి వచ్చి అక్షింతలకు సోమవారం ప్రత్యేక పూజలు చేసి మాజీ ఎంపీటీసీ పులిపంపుల సైదులుగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ గోల్డ్ వ్యాపారి ఆనంద్ స్థానిక రామాలయానికి రూ.40వేల విలువైన నూతన మైక్‌సెట్‌ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు కాటూరి రామాచార్యులు, చైర్మన్ ముత్యాల వెంకన్న, ఓరుగంటి సత్యనారాయణ, గోపాల్ రావు, గాజుల సోమన్న, బండారు దయాకర్, వినయ్, ఈగ నాగన్న, ఎలగందుల సంజీవ, ముత్యాల మల్లయ్య, తల్లాడ కేదారి, గిరి, ఆనంద్, గోపారపు సత్యనారాయణ, రమేశ్, పెద్దబోయిన అజయ్‌కుమార్, మల్లయ్య, తల్లాడ భిక్షం, ఓరుగంటి సంతు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

సమాజ సేవలో అంతా భాగస్వాములు కావాలి

- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, జనవరి 1 : ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల అరవింద ధ్యాన మందిరంలో సోమవారం నిర్వహించిన ధ్యాన కార్యక్రమంతో పాటు విద్యానగర్‌లో గల సంత్ నిరంకార్ కేంద్రంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరై పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ అందించే నిస్వార్థమైన సేవలే అద్భుత ఫలితాలు అందిస్తాయన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, దయాగుణాలతో మెలిగే వారికి ఎప్పుడూ విజయమే చేకూరుతుందన్నారు. ఇటువంటి మానవతా కేంద్రాలు మానవ మనుగడకు ఎంతో దోహద పడుతాయని తెలిపారు. యోగా, ధ్యానాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తండ్రి గుంటకండ్ల రాంచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దోసపాటి గోపాల్, వేదాసు వెంకయ్య, సంఘం సభ్యులు కొల్లు మధుసూదన్‌రావు, అంగిరేకుల నాగార్జున, మీలా మహదేవ్, కడారు సరళాదేవి, పెద్దిరెడ్డి గణేశ్, ఉప్పల ఆనంద్, డాక్టర్ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్య దేవాలయాన్ని మహా స్వామిజీ సందర్శన

అర్వపల్లి, జనవరి 1 : మండలంలోని తిమ్మాపురం సూర్య దేవాలయాన్ని కర్ణాటక రాష్ట్ర హల్తీపూర్ వామన ఆశ్రమ పీఠాధిపతి మహా స్వామిజీ సోమవారం దర్శించుకున్నారు. లోక కల్యాణార్థం తాను పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రవచనాలు చేస్తున్న మహా స్వామిజీ